## తోటి స్నేహితుల ఆడబిడ్డల కోసం 'బంగారు తల్లి' కార్యక్రమం



**భీమదేవరపల్లి మార్చి 13 (ప్రజా మంటలు)** :మండలంలోని ముల్కనూర్ జెడ్పిహెచ్ఎస్‌లో 199798 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన మిత్రబృందం తమ స్నేహబంధాన్ని కేవలం జ్ఞాపకాలకే పరిమితం చేయకుండా సమాజానికి ఆదర్శంగా నిలిచే విధంగా సేవా కార్యక్రమాలు చేపడుతోంది. తోటి స్నేహితుల కుటుంబాలకు అవసర మైనప్పుడు అండగా నిలవాలనే సంకల్పంతో ఈ మిత్రబృందం "బంగారు తల్లి" అనే వినూత్న కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ కార్యక్రమం ద్వారా తమతో కలిసి చదువుకున్న స్నేహితుల ఆడబిడ్డల వివాహాలకు సహాయం అందించాలనే లక్ష్యంతో ముందుకు వచ్చారు. ఇందులో భాగంగా తమ తోటి స్నేహితుడు వంగరాజు కుమార్తె సిరి వివాహం సందర్భంగా మిత్రబృందం సభ్యులు కలిసి రూ.70 వేల నగదు సహాయంతో పాటు పట్టు వస్త్రాలను అందజేసి తమ స్నేహబంధాన్ని చాటుకున్నారు. పాఠశాలలో కలిసి చదువుకున్న ఈ స్నేహితులు గత 25 సంవత్సరాలుగా పరస్పర సహకారం, అనుబంధంతో తమ స్నేహాన్ని కొనసాగించుకుంటూ వస్తున్నారు. ఎవరికైనా కష్టం వచ్చినప్పుడు అందరూ కలిసి సహాయం చేయడం, సంతోషకర సందర్భాల్లో భాగస్వాములు కావడం వంటి మంచి సంప్రదాయాన్ని కొనసాగిస్తున్నారు. ఇప్పుడా స్నేహాన్ని మరింత అర్థవంతంగా మార్చేందుకు 'బంగారు తల్లి' అనే పేరుతో సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు.

## రైతులు ఆయిల్ పామ్ సాగు పై దృష్టి సారించాలి

### ఎమ్మెల్యే డా .సంజయ్ కుమార్




**జగిత్యాల మార్చి 13 ( ప్రజా మంటలు)** :రైతులు ఆయిల్ ఫామ్ సాగుపై దృష్టి సారించాలని జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ అన్నారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జగిత్యాల జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ వారి ఆధ్వర్యంలో రైతు విజ్ఞాన యాత్ర శిక్షణ కార్యక్రమంలో భాగంగా జగిత్యాల జిల్లా ఆయిల్ ఫామ్ సాగు చేసే రైతులు సిద్దిపేట జిల్లా నరిమెట్టలో ఆయిల్ ఫెడ్ ఫ్యాక్టరీ సందర్శన, శిక్షణ మరియు మార్కెటింగ్ అవగాహన కార్యక్రమానికి వెళుతున్న బస్సును జెండా ఊపి ప్రారంభించిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ ఎమ్మెల్యే మాట్లాడుతూ నేడు దేశంలో అత్యధిక డిమాండ్ ఉన్న పంట ఆయిల్ ఫామ్ సాగు.ఆయిల్ ఫామ్ లో అంతర పంటలు సైతం సాగు చేపట్టి రైతులు ఆదాయం పొందవచ్చు అన్నారు.జిల్లా రైతులు ఆయిల్ ఫామ్ సాగు పై దృష్టి సారించాలని అన్నారు.శిక్షణ కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి అన్నారు.ఈ కార్యక్రమంలో ఆత్మ ఛైర్మెన్ కాటిపెల్లి గంగారెడ్డి, జిల్లా ఉద్యాన శాఖ అధికారి శ్రీమతి లత ,సాంకేతిక ఉద్యాన అధికారి శ్యాంప్రసాద్ ,హార్టికల్చర్ అధికారి స్వాతి,జిల్లా రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా ఉద్యోగులకు అధికారులకు

### ఎమ్మెల్యే డా సంజయ్ చే ప్రశంసా పత్రాల అందజేత



**జగిత్యాల మార్చి 13 (ప్రజా మంటలు)** :జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా మహిళ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళ దినోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొనీ మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన స్థానిక ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ అనంతరం మహిళ ఉద్యోగులు,అధికారులకు ప్రశంసా పత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు బి ఎస్ లత,రాజ గౌడ్,జిల్లా మహిళ శిశు సంక్షేమ శాఖ అధికారి రాజ్ కుమార్,మున్సిపల్ ఛైర్మెన్ లు సమీండ్ల వాణి శ్రీనివాస్,ధర్మపురి మున్సిపల్ చైర్మన్ నాగలక్ష్మి, జిల్లా వైద్యాధికారి సుజాత, బిసి వెల్ఫేర్ అధికారి సునీత, టి ఎల్ ఎఫ్ అధ్యక్షురాలు నాగ లక్ష్మి, ఏవో శ్రీనివాస్,మహిళఅధికారులు,మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## కవితకు జన్మదిన శుభాకాంక్షలు



**సికింద్రాబాద్, మార్చి 13 (ప్రజా మంటలు):** మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు తెలంగాణ ఉద్యమకారుడు పొట్లకాయల వెంకటేశ్వర్ ముదిరాజ్ శుక్రవారం జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ జాగృతి ద్వారా మహిళలను ఒకే తాటిపైకి తీసుకువచ్చి బతుకమ్మ పండుగను రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహించేలా చేసిన కవిత భవిష్యత్తులో మరిన్ని ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో రాష్ట్ర మహిళ ముఖ్యమంత్రిగా ఎదగాలని కోరుకుంటూ ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ హామీతో

### ఆందోళన విరమించిన గ్రామస్తులు




**సారంగాపూర్ మార్చి 13 (ప్రజా మంటలు)** :సారంగాపూర్ మం. పెంబట్ల కొనాపూర్ బ్రిడ్జ్ వద్ద పనులు త్వరగా పూర్తి చేయాలని బ్రిడ్జ్ వద్ద గ్రామస్థులు ఆందోళన చేపట్టగా పలు ప్రభుత్వ కార్యక్రమాల నిమిత్తం అటుగా వెళ్తున్న జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ఆందోళన చేస్తున్న గ్రామస్తులతో మాట్లాడి బ్రిడ్జి దగ్గర అప్రోచ్ రోడ్డు త్వరిత గతిన పూర్తి కి కృషి చేస్తానని,సంబంధిత ఈఈ తో ,కాంట్రాక్టర్ తో ఫోన్ లో మాట్లాడి త్వరిత గతిన పూర్తి చేయాలని,రాయికల్ మండల రామాజీ పెట్,మహిత పూర్ బ్రిడ్జి వద్ద కూడా సమస్య ఉందని పరిష్కారానికి కృషి చేయాలని,ప్రజలకు ,రవాణా దారులకు ఇబ్బంది లేకుండా చూడాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే హామీ ఇవ్వగా ఆందోళన విరమించిన గ్రామస్తులు,నాయకులు.

## గల్ఫ్ కార్మికుల కుటుంబాలకు తెలంగాణ రాష్ట్ర సర్కార్ చేయుత

**జగిత్యాల మార్చి 13 ( ప్రజా మంటలు)** :ఎమ్మెల్యే క్వార్టర్ లో జగిత్యాల పట్టణానికి చెందిన 4గురు గల్ఫ్ కార్మికులు గల్ఫ్ లో మరణించగా వారి కుటుంబ సభ్యులకు ఒక్కొక్కరికి 5 లక్షల చొప్పున 20లక్షల రూపాయల విలువగల ప్రొసీడింగ్ కాపీలను భాధిత కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అందజేసిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ జగిత్యాల పట్టణ రూరల్ అర్బన్ మండలానికి చెందిన 10 మంది ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మీ పథకం ద్వారా మంజూరైన 10 లక్షల రూపాయల విలువగల చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజంగి నందయ్య, మున్సిపల్ చైర్మన్ సమీండ్ల వాణి శ్రీనివాస్,ఎమ్మార్వో రామ్మోహన్,సీనియర్ నాయకులు బాలే శంకర్, మహేశ్వర్ రావు, బాల ముకుందం , గడ్డం నారాయణ రెడ్డి,సర్పంచుల ఫోరమ్ కట్ట రాజేందర్,సర్పంచ్ లు తదితరులు పాల్గొన్నారు.

## క్లీన్ కంటోన్మెంటే లక్ష్యం

### ఎమ్మెల్యే శ్రీగణేష్



**సికింద్రాబాద్, మార్చి 13 (ప్రజామంటలు):** కంటోన్మెంట్‌లో చెత్త సేకరణ వాహనదారులతో ఎమ్మెల్యే శ్రీగణేష్ సమావేశమయ్యారు. శుక్రవారం మడ్‌ఫోర్ట్‌లోని కంటోన్మెంట్ వర్క్‌షాప్‌లో బోర్డు సీఈఓ అరవింద్ కుమార్ ద్వివేది తో కలిసి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు ఇంటింటికీ వెళ్లి చెత్త సేకరించాలని వాహనదారులకు సూచించారు. ఒప్పందం ప్రకారం 80 వాహనాలు నడపాల్సి ఉండగా ప్రస్తుతం 52 వాహనాలే తిరుగుతున్నాయని, వెంటనే పూర్తి స్థాయిలో సేవలు అందించాలని అన్నారు.ప్రస్తుత జనాభాకు సుమారు 160 వాహనాలు అవసరమని తెలిపారు. కంటోన్మెంట్ బోర్డు కూడా వాహనాల సంఖ్య పెంచి శుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ప్రజలు కూడా రోడ్లపై చెత్త వేయకుండా సహకరించాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో బోర్డు నామినేటెడ్ సభ్యురాలు భానుక నర్మద మల్లికార్జున్, హెల్త్ సూపరింటెండెంట్లు దేవేందర్, మహేందర్, శానిటేషన్ ఇన్స్పెక్టర్లు అశుతోష్ చౌహాన్, పుష్పేందర్ గుప్త తదితరులు పాల్గొన్నారు.

## గల్ఫ్ దేశాల్లో చిక్కుకున్న మంచిర్యాల కార్మికులు

### వారి రక్షణకు ఎన్‌హెచ్‌ఆర్‌సీని ఆశ్రయించిన న్యాయవాది



**సికింద్రాబాద్, మార్చి 13 ( ప్రజామంటలు):** మంచిర్యాల జిల్లాకు చెందిన పలువురు కార్మికులు గల్ఫ్ దేశాల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో మానవ హక్కుల న్యాయవాది రామారావు ఇమ్మనేని జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్‌హెచ్‌ఆర్‌సీ)ను ఆశ్రయించారు. ఈ కార్మికులు దుబాయ్, బహ్రెయిన్, ఖతార్, ఒమాన్ దేశాల్లో చిక్కుకుపోయి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు.ఈ ఫిర్యాదును స్వీకరించిన జాతీయ మానవ హక్కుల కమిషన్ తెలంగాణకు చెందిన కార్మికుల దుస్థితిపై కేసు నమోదు చేసింది. విదేశాలకు ఉపాధి కోసం వెళ్లిన కార్మికులకు వేతనాలు చెల్లించకపోవడం, జీవనోపాధికి అవసరమైన కనీస సదుపాయాలు లేకపోవడం వంటి సమస్యలు ఎదురవుతున్నాయని ఫిర్యాదులో వెల్లడించారు.చిక్కుకుపోయిన కార్మికులకు రావలసిన బకాయి వేతనాలు, నష్టపరిహారం మరియు జీవన ఖర్చులు తక్షణమే చెల్లించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని ఇమ్మనేని కోరారు. అలాగే హైదరాబాద్‌లోని ప్రొటెక్టర్ ఆఫ్ ఎమిగ్రెంట్స్ కార్యాలయానికి ఆదేశాలు జారీ చేసి కార్మికులను రక్షించి స్వదేశానికి తీసుకురావడానికి అవసరమైన చర్యలు చేపట్టాలని ఎన్‌హెచ్‌ఆర్‌సీని ఆయన విజ్ఞప్తి చేశారు.గల్ఫ్ దేశాల్లో పనిచేస్తున్న వలస కార్మికులు ఎదుర్కొంటున్న దోపిడీ, కష్టాలు ఈ పిటిషన్‌లో ప్రస్తావించబడినట్లు తెలిపారు. బాధిత కార్మికుల రక్షణ కోసం తక్షణమే దౌత్య మరియు పరిపాలనా స్థాయిలో చర్యలు తీసుకోవాలని పిటిషన్‌లో కోరారు.

## ఘనంగా కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలు

### గోధుమలతో భారీ చిత్రం, డాక్యుమెంటరీ విడుదల






**హైదరాబాద్ మార్చి 13 (ప్రజా మంటలు):** తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత, జన్మదిన వేడుకలు హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. అర్ధరాత్రి తర్వాత తెలంగాణ జాగృతి నాయకులు కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించారు.శుక్రవారం ఉదయం వేద పండితులు ఆశీర్వాదాలు అందించగా, బంజారా పూజారులు సంప్రదాయ విధానంలో దీవించారు. జాగృతి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో కార్యాలయానికి చేరుకుని శుభాకాంక్షలు తెలిపారు. భారీ గజమాలతో అభిమానులు తమ అభిమానాన్ని వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో కూడా జాగృతి కార్యకర్తలు జన్మదిన వేడుకలు నిర్వహించారు.గోధుమలతో భారీ చిత్రం యూపీ లోనిమురాదాబాద్ లో కళాకారుడు జావేద్ మాలిక్ గోధుమలతో బతుకమ్మ ఎత్తుకున్న కవిత చిత్రాన్ని బిల్డింగ్ పై రూపొందించాడు. ఈ చిత్రాన్ని నిజామాబాద్‌కు చెందిన జాగృతి యువ నాయకులు మైలారం అరుణ్ రెడ్డి, కృష్ణారెడ్డి ఏర్పాటు చేశారు.కవిత జన్మదినం సందర్భంగా రూపొందించిన డాక్యుమెంటరీని ప్రసాద్ లాబ్ లో ఆవిష్కరించారు. ఈ డాక్యుమెంటరీలో తెలంగాణ ఉద్యమంలో కవిత పాత్ర, తెలంగాణ సంస్కృతి పరిరక్షణకు చేసిన ప్రయత్నాలు, బతుకమ్మ పండుగను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లిన కార్యక్రమాలు, ప్రజా సమస్యలపై చేపట్టిన ఉద్యమాలను చూపించారు.డాక్యుమెంటరీ రూపొందించిన చిన్ను గౌడ్‌ను కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు అభినందించారు.

## భూసార పరీక్షలతోనే అధిక దిగుబడి సాధ్యం

### శాస్త్రవేత్త డా. సిహెచ్ రాములు



**భీమదేవరపల్లి మార్చి 13 (ప్రజా మంటలు)** :మండలం కొత్తపల్లి రైతు వేదికలో ఆత్మ సౌజన్యంతో రైతులకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం సీనియర్ శాస్త్రవేత్త డా. సిహెచ్ రాములు పాల్గొని రైతులకు భూసార పరిరక్షణ మరియు శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులు భూసార పరీక్షలు చేయించుకుని భూమికి అవసరమైన ఎరువులను మాత్రమే వాడితే అధిక దిగుబడి సాధ్యమవుతుందని తెలిపారు. భూమిని అవసరానికి మించి దున్నకూడదని, ఎక్కువసార్లు దున్నితే నేలలో సేంద్రీయ కర్బనం తగ్గిపోతుందని చెప్పారు. పంటల అవశేషాలను కాల్చకుండా నేలలో కలపాలని, దీంతో నేలలో కర్బనం పెరిగి సూక్ష్మజీవాల సాంద్రత పెరిగి పోషకాల వినియోగ సామర్థ్యం మెరుగుపడుతుందని తెలిపారు. రాబోయే రబీ పంటల అనంతరం రైతులు తప్పనిసరిగా భూసార పరీక్షలు చేయించుకుని, పరీక్షల ఆధారంగా ఎరువులు వాడితే నేల ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు రైతులకు ఆర్థికంగా లాభం ఉంటుందని చెప్పారు. అలాగే ప్రకృతి వ్యవసాయం పద్ధతిలో గో ఆధారిత వ్యర్థాలతో ద్రవ జీవామృతం, ఘన జీవామృతం, అగ్ని హస్త్రం వంటి తయారుచేసుకుని ఉపయోగిస్తే నేల ఆరోగ్యం మెరుగుపడుతుందని శాస్త్రవేత్తలు సూచించారు. వ్యవసాయ అధికారి పద్మ మాట్లాడుతూ, వ్యవసాయ శాఖ చేపడుతున్న పథకాలు మరియు కార్యక్రమాల గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సుమలత, నాగరాజు, కమల్ హాసన్, శైలజ, క్రిసోలైట్ , రవితేజ కొత్తపల్లి సర్పంచ్ శిఖ ప్రదీప్, సాయినగర్ సర్పంచ్ మేకల వెంకన్న ఉన్నారు.

## పకడ్బందీగా 10వ తరగతి పరీక్షల ఏర్పాట్లు

### ఇన్విజిలేటర్లకు సూచనలు ఎంఈఓ సునీత రాణి



**భీమదేవరపల్లి మార్చి 13 (ప్రజా మంటలు)** :మండలంలో జరగనున్న 10 వ తరగతి పబ్లిక్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) ఎం. సునీత రాణి తెలిపారు. పరీక్షలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా ప్రశాంతంగా నిర్వహించేందుకు సంబంధిత అధికారులకు మరియు ఇన్విజిలేటర్లకు ప్రత్యేక సూచనలు జారీ చేసినట్లు ఆమె పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాలలో విద్యార్థులకు తాగునీరు, కూర్చునే ఏర్పాట్లు, విద్యుత్, ప్రథమ చికిత్స వంటి సౌకర్యాలు కల్పించాలని అధికారులకు ఆదేశించారు. పరీక్షలు జరుగుతున్న సమయంలో కేంద్రాలలో క్రమశిక్షణ పాటించడంతో పాటు విద్యార్థులు ఎటువంటి నకలు చర్యలకు పాల్పడకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇన్విజిలేటర్లు తమ విధులను బాధ్యతగా నిర్వహించాలని, పరీక్ష సమయానికి ముందే కేంద్రాలకు చేరుకుని హాల్ టికెట్లను పరిశీలించి విద్యార్థులను పరీక్షా గదులకు పంపించాలని తెలిపారు. అలాగే పరీక్షల సమయంలో మొబైల్ ఫోన్లు మరియు ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించరాదని స్పష్టం చేశారు. పరీక్షలు పారదర్శకంగా మరియు ప్రశాంతంగా జరిగేలా అన్ని అధికారులు సమన్వయంతో పని చేయాలని ఎంఈఓ సునీత రాణి సూచించారు.

## ప్రజా బాట కార్యక్రమం లో

### ఇండ్లపై నుండి వెళ్లే విద్యుత్తు లైన్ల మార్పిడి






**గొల్లపల్లి మార్చ్ 13ప్రజా మంటలు** :గొల్లపల్లి మండలం లోని చిల్వకోడూరు సెక్షన్ పరిధిలోని దట్నూర్ గ్రామంలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ప్రజా బాట కార్యక్రమం నిర్వహించారు గ్రామంలోని ఇళ్ల పైగా వెళ్లే విద్యుత్ లైన్లను మార్చేందుకు సుమారు రూ.5 లక్షల అంచనా వ్యయంతో పనులు పూర్తి చేశారు.ఎస్సీ, ఎస్టీ మరియు దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్మన్ కుమార్ ప్రత్యేకంగా సహకరించి నిధులు మంజూరు చేయించడంతో గ్రామ ప్రజలకు ఎంతో ఉపశమనం కలిగింది. ఇళ్లపై నుంచి వెళ్లే విద్యుత్ లైన్లను మార్చడం వల్ల ప్రమాదాల అవకాశాలు తగ్గాయని గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బెక్కం గంగయ్య, ఉపసర్పంచ్ జక్కుల తిరుపతి, ఏఇ, రాకేష్ కుమార్, చిల్వకోడూరు, సబ్ ఇంజనీర్ మహేష్,విద్యుత్ శాఖ సిబ్బంది, వార్డ్ సభ్యులుగ్రామ ప్రజలు మంత్రి కి విద్యుత్ శాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

## గజ్జల రమేష్ ను వెంటనే అరెస్ట్ చేసి కేసు నమోదు చేయాలి

### ఎమ్మార్వో ఆఫీస్ ముందు వీఆర్ఏ ల ధర్నా

### గురువారం సాయంత్రం నోటీసు ఇవ్వడం కోసం వెళ్లిన వీఆర్ఏపై దాడి చేసిన గజ్జల రమేష్

### న్యాయం జరిగే వరకూ విధులకు హాజరు కామని వీఆర్ఏ ల నిరసన



**భీమదేవరపల్లి మార్చి 13 (ప్రజా మంటలు)** :విధి నిర్వహణలో భాగంగా వేముల సతీష్ అనే వీఆర్ఏ ఆర్డీవో ఆఫీస్ నుండి వచ్చిన నోటీసు ఇవ్వడం కోసం గురువారం సాయంత్రం గజ్జల రమేష్ నివాసానికి వెళ్లారు. నోటీస్ లు అందించగా అతను నేను నోటీసులు తీసుకోను, సంతకం పెట్టను రా లం.డ కొడకా అని బూతులు తిడుతూ ఏం పీక్కుంటావో పీక్కో అని మాటలు అంటూ తనపై దాడి దాడి చేసినట్లు వీఆర్ఏ సతీష్ తెలిపారు. నేను సర్పంచ్ భర్తను ఒక వార్డ్ మెంబర్ ను నన్ను ఏం పీకలేవు. నేను తలుచుకుంటే నిన్ను ఉద్యోగం నుంచి పీకి పడేపిస్తా అని, ఎక్కడి జాతి రా నీది అని తిడుతూ నామీద దాడి చేసినాడని తెలిపారు. విధులలో ఉన్న నాపై దాడి చేసిన గజ్జల రమేష్ ను అరెస్టు చేసి కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వీఆర్ఏ సతీష్ కోరారు.

## జనగామలో నిరుద్యోగ జెఎసి నాయకుల ముందస్తు అరెస్టులు




**జనగామ, మార్చి 13 (ప్రజా మంటలు)** :జనగామలో నిరుద్యోగ జేఏసీ నాయకులను శుక్రవారం జనగామ పోలీసులు ముందస్తు అరెస్టులు చేశారు.నేడు హైదరాబాద్ దిల్సుఖ్ నగర్ లో నిరుద్యోగ జేఏసీ పిలుపుమేరకు లక్ష మందితో నిరుద్యోగ మార్చ్ కోసం నిరుద్యోగ జెఎసి ఆధ్వర్యంలో నిర్వహించనున్న చలో హైదరాబాద్ కార్యక్రమం నేపథ్యంలో జనగామ పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. అరెస్టయిన వారిలో తెలంగాణ నిరుద్యోగ జెఎసి జనగామ జిల్లా అధ్యక్షుడు మంగళంపల్లి రాజు, జిల్లా నాయకులు తుంగ కౌశిక్, గన్ను కార్తిక్ ఉన్నారు. ఈ అరెస్టులపై జనగామ జిల్లా జేఏసీ కన్వీనర్ మంగళంపల్లి రాజు మాట్లాడుతూ ప్రభుత్వం ఒక సంవత్సర కాలంలో రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ ఇచ్చి ఈరోజు లక్షల మంది నిరుద్యోగులను అరెస్టు చేస్తుందని ఈ అరెస్టులపై నిరుద్యోగ జేఏసీ పోరాటం చేస్తుందని ఈ అరెస్టులతో నిరుద్యోగ జేఏసీ ఉద్యమం ఆగదని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే ఉద్యోగ నియామాసాలు చేపట్టాలని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఏబివి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కవులు కళాకారుల

### పరిచయ వేదిక






**జనగామ, మార్చి 13 (ప్రజా మంటలు)** :జనగామ ఏబివి ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ లో 'విద్యార్థుల సాంస్కృతిక ,సాహిత్య క్లబ్" ఆధ్వర్యంలో కవులు- కళాకారుల పరిచయ వేదిక కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. విద్యార్థుల్లో సాహిత్యం, కళల పట్ల ఆసక్తిని పెంచాలని లక్ష్యంతో తొలి కార్యక్రమంగా ప్రజా కళాకారులు, కవులు కళాకారుల ఐక్యవేదిక అధ్యక్షుడు జి.కృష్ణ ముఖ్య ప్రసంగీకులుగా ఆహ్వానించారు. 1985 నుండి కళా ప్రస్థానం మొదలైందని సామాజిక చైతన్య సాధనకు పాటలు పాడటం మొదలు పెట్టానని తెలుపుతూ, మాట పాటలతో కృష్ణ అలరించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థుల్లో నిబిడీకృతమైన కళలను బయటకు తీసుకురావడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. అధ్యాపకులు లక్ష్మీ అనురాధ, శ్రీదేవి, గొలుసుల నర్సయ్య, ఎ.ఒ. మెహర్ రాజు కుమార్, చీటూరు నర్సింహులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్డబ్ల్యూఎస్ ఏఈని సస్పెండ్ చేయాలి

### పైడిపెల్లి పృథ్విరాజ్ గౌడ్ బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబర్



**భీమదేవరపల్లి మార్చి 13 (ప్రజా మంటలు)** :మండలంలోని గ్రామాల్లో త్రాగునీటి సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న గ్రామీణ నీటి సరఫరా శాఖ (ఆర్డబ్ల్యూఎస్) అసిస్టెంట్ ఇంజనీర్ సతీష్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబర్ పైడిపల్లి పృథ్వీరాజ్ గౌడ్ డిమాండ్ చేశారు. మండలంలో ఏఈ సతీష్ ఎప్పుడూ అందుబాటులో ఉండటం లేదని ఆరోపించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయానికి వెళ్లినా ఆయన కనిపించడం లేదని తెలిపారు. వేసవి సమీపిస్తున్న నేపథ్యంలో గ్రామాల్లోని బోర్లు, పైప్‌లైన్ల మరమ్మతులపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం బాధాకరమని అన్నారు. ఉన్నతాధికారులతో సత్సంబంధాలు ఉండటంతోనే ఏఈ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. వెంటనే ఆయనను సస్పెండ్ చేసి, మండలంలోని గ్రామాల్లో తాగునీటి సమస్యలను పరిష్కరించాలని కోరారు.

## జగిత్యాల జిల్లా పదోవ తరగతి పబ్లిక్ పరీక్ష కేంద్రాల

### వద్ద సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ అమలు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్




**జగిత్యాల మార్చి 13 ( ప్రజా మంటలు)** :మార్చి 14 నుండి ఏప్రిల్ 16 వరకు జిల్లా పరిధిలోని 68 పరీక్ష కేంద్రాలలో నిర్వహించే పదోవ తరగతి పబ్లిక్ పరీక్షల సందర్భంగా అయా పరీక్ష కేంద్రాల వద్ద ఉదయం 8:30 గంటల నుండి మధ్యాహ్నం 1:30 గంట వరకు సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ అమలులో వుంటుందని తెలిపారు .పరీక్ష కేంద్రాలకు 200 మీటర్ల దూరం వరకు గుంపులుగా వుండరాదని సూచించారు.అదేవిధంగా పరీక్ష కేంద్రల చుట్టుపక్కల ఏలాంటి సభలు, సమావేశాలు ,ర్యాలీలకు ,మైకులు, డిజేలతో ఉరేగింపులు ,దర్నలు,నిర్వహించరాదని పెర్కొన్నారు .పరీక్ష సమయంలో పరిసరాలలోని ఇంటర్నెట్ సెంటర్స్, జిరాక్స్ షాపులు మూసివేయాలని సూచించారు. విద్యార్థులు ప్రశాంత వాతావరణం లో పరీక్షలు రాసే విధంగా ఎటువంటి ఆటంకాలు తలెత్తకుండా భద్రత ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

## ఇఫ్తార్ విందు ఆత్మీయత, మతసామరస్యానికి ప్రతీక

### ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్




**జగిత్యాల మార్చి 13 ( ప్రజా మంటలు)** :పవిత్ర రంజాన్ ఉపవాస దీక్ష సందర్భంగా ముస్లిం సోదరుల కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు ఆత్మీయత,మతసామరస్యానికి ప్రతీక అని అన్నారు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ జగిత్యాల పట్టణంలో ఖిలగడ్డ కమ్యూనిటీ హాల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆద్వర్యం లో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో పాల్గొని ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లిం సోదరులకు ఖర్జూరం,ఫలహారాలు తినిపించి దీక్షను విరమింప చేసి,ఇఫ్తార్ విందు లో పాల్గొన్నారు. ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్,వైస్ చైర్మన్ జీనత్ పర్వీన్ మున్నా,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజంగి నందయ్య, ఎం.ఆర్.ఓరామ్మోహన్,మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం,మాజీ వైస్ చైర్మన్ మన్సూర్, ఎం ఐ ఎం జిల్లా అధ్యక్షుడు లియాఖత్ అలీ మోసిన్ ,నాయకులు అడువల లక్ష్మణ్,కౌన్సిలర్ లు,పట్టణనాయకులు,మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

